
బాలల
ఏప్రియల్ 2017
బొమ్మరిల్లు
రూ. 20/-
V. Krishna Mohan
శ్రీమతి రావినూతల సువర్ణాకన్నన్‌గారి
అద్భుత సీరియల్
విచిత్ర మహల్

# కూడళ్ళలో విగ్రహాలు

- ప్రతాప వెంకట సుబ్బారాయుడు, సికింద్రాబాద్

"మొన్న నాలుగు రోడ్లు కూడలిలో ఒక విగ్రహం పెట్టారు చూశావా?" అడిగాడు పద్నాలుగేళ్ళ శ్రీను .

"పెట్టారని తెలుసు గాని ఎవ రిదో పట్టించుకోలేదు, నీకు తెలుసా ?" అన్నాడు రాజు.

"ఆ అది బాబా సాహేబ్ అంబేద్కర్ గారిది. ఆయన ఏప్రిల్ 14,1891 లో జన్మించారు. డిసెంబరు 6, 1956 లో పరమపదించారు.

అంబేద్కర్ ధర్మశాస్త్ర పండితుడు, మన రాజ్యాంగ నిర్మాత, మన దేశ తొలి న్యాయశాఖ మంత్రి. న్యాయవాది. చరిత్రకారుడు అర్థశాస్త్ర వేత్త, మంచి వక్త పత్రిక సంపాదకుడు" గడగడ చెప్పాడు.

"అబ్బో నీకు చాలా విషయాలు తెలుసే" ఆశ్చర్యంగా అన్నాడు.

"ఆసక్తి ఉంటే అన్నీ తెలుస్తాయి, కూడళ్ళలో దేశనాయకులు విగ్రహాలు కేవలం దారి తెలుసుకోవడం కోసం పెట్టారు. నాలుగు వైపుల నుంచి నలుగురు వసు&ంటారు... ఆ విగ్రహాలను చూసి వాళ్ళ గురించి తెలుసుకుని వాళ్ళు చేసిన పనుల వల్ల స్ఫూర్తి నొందుతారని ప్రతిష్టి సారు. ఏ వూడళ్ళు ఏ విగ్రహం కనిపించినా మా నాన్నగారిని ఆయన గురించి అడుగుతాను. నాన్న గారు అన్నీ వివరంగా చెబుతారు. అయినా ఆ విగ్రహాల కిం శిలాఫలకం ఉంటుంది. అందులో ఆ నాయకునికి సంబంధించిన వివరాలు క్లుప్తంగా ఉంటాయి. కాస్త సమయం తీసుకుని ఓపిగ్గా చదివితే సరిపోతుంది."

"ఇహనుంచి మన ఊళ్ళోనే కాకుండా, ఏ ఊరికెళ్ళినా కూడళ్ళలోని నాయకుల విగ్రహాలు చూసి వాళ్ళగురించి పెద్దల నడిగి తెలుసుకుంటాను." ఆనందంగా అన్నాడు.